# హైలెస్సా ఒలెస్సా

## (పడవ పాట)

### శ్రీమతి సరస్వతి భట్టార్ గారి సౌజన్యంతో

హైలెస్సా ఒలెస్సా
ఓ హైలెస్సా ఒలెస్సా
ఆకాశం ఒంగిందీ
ఆ కడలీ పొంగిందీ
చిరుగాలీ సాగిందీ
తెరచాపా ఊగిందీ
హైలెస్సా ఒలెస్సా
ఓ హైలెస్సా ఒలెస్సా

ఆ గాలీ మా తల్లీ
యీ యేరూ మా తండ్రీ
ఆ మబ్బూ మా అన్నా
ఈ కెరటం మా చెల్లీ (2)

హైలెస్సా ఒలెస్సా
ఓ హైలెస్సా ఒలెస్సా

అద్దరినీ వరి చేలూ
ఇద్దరినీ రెల్లు పూలూ
పాల పిట్టా గువ్వలంటా
పావురాయీ జంటలంటా(2)

హైలెస్సా ఒలెస్సా
ఓ హైలెస్సా ఒలెస్సా
ఆకాశం ఒంగిందీ
ఆ కడలీ పొంగిందీ
చిరుగాలీ సాగిందీ
తెరచాపా ఊగిందీ
హైలెస్సా ఒలెస్సా
హైలెస్సా ఒలెస్సా
హైలెస్సా ఒలెస్సా


మాగంటి వంశీ మోహన్ www.maganti.org maganti.org@gmail.com